
GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 26 -05-2024 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




## సరస్వతీ పుష్కరాల 'ముగింపు దశ'

– ఎటు చూసినా భక్తజన సంద్రంగా మారిన పుష్కర ఘాట్ – ట్రాఫిక్ మాయమైన కాళేశ్వరం
– భారీ వర్షాలకు బురదమయమైన రోడ్లు – గవర్నర్ దంపతుల ప్రత్యేక పూజలు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం త్రివేణి సంగమంలో జరుగుతున్న సరస్వతి నది పుష్కరాలు సోమవారంతో ముగియనున్నాయి. పుష్కరాలు ముగియనున్న నేపథ్యంలో పుణ్య స్నానమాచరించేందుకు భక్తులు భారీగా కాళేశ్వరానికి తరలి వచ్చారు. సరస్వతి నదిలో పుణ్యస్నానం చేసి స్వామివారిని దర్శించుకున్నారు. తెలంగాణ నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా కాళేశ్వరం తరలి వస్తున్నారు. ఈ పుష్కరాలు మే 15వ తేదీన ప్రారంభమైన సంగతి తెలిసిందే. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాల్లో పుణ్యస్నానమాచరిస్తే.. కోరికలు తీరుతాయని భక్తులు విశ్వస్తారు. దీంతో చివరి రెండు రోజుల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంది.




2లో

# అనుమతులు లేకుండా అక్రమంగా ఫంక్షన్ హాలు నిర్మాణం

ప్రభుత్వ ఖజానాకు భారీ గండి 5 సంవత్సరాలు గా పన్ను ఎగవేత
నిద్రావస్థలో గొల్లపల్లి గ్రామ పంచాయతీ అధికారులు
నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న వైనం
ఫంక్షన్ హాలు యజమానికి రాజకీయ అండదండలు
చర్యలకు జంకు తున్న అధికారులు, హెచ్ఎమ్డిఎ పదిలోనిది అంటూ బుకాయింపు
ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామన్న పంచాయతీ కార్యదర్శి అనిత

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 25:** గ్రామస్తులు రూ.300 లు ఇంటి పన్ను బకాయి పడితేనే ఒంటికాలు మీద లేచే గ్రామ పంచాయతీ అధికారులు. ఏకంగా గత 5 సంవత్సరాల క్రితం అక్రమంగా నిర్మించిన ఫంక్షన్ హాలు గురించి పట్టించుకోవడం మానేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఫంక్షన్ హాల్ నిర్మిస్తే అధికారులు మాత్రం చూసి చూడ నట్లు వ్యవహరిస్తున్నారు.




5లో

# బడిబాట పట్టేనా...?

ప్రణాళిక సిద్ధం చేస్తున్న విద్యాశాఖ...!
వచ్చేనెల 6 నుండి 19 వరకు కార్యక్రమాలు...!
సర్కారు బడుల్లో పిల్లల్ని చేర్పించడమే లక్ష్యం..!

4లో





## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ హైస్కూల్ లో 2006 లో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఆర్కే ఫంక్షన్ హాల్ లో పూర్వ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు..తమకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థులు ఒకరికొకరికి ఆత్మీయంగా పలకరించుకొని ఆనాటి స్మృతులను పంచుకున్నారు..ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ ప్రధానోపాధ్యాయులు మాధగోని బిక్షం గౌడ్,కొంపల్లి చంద్రమౌళి, ఉపాధ్యాయులు శివకుమార్, రాజు, మహేష్, వెంకన్న, ఉస్మాన్, రషీద్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేశవరం మల్లేష్, చంద్రబాబు ,నాగరాజు ,బండారు భాస్కర్, శేఖర్, వెంకటేష్, రాజు విజయ్, గణేష్ ,పృథ్వి తదితరులు పాల్గొన్నారు..

## యువకుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల కేంద్రానికి చెందిన పందుల నరసింహా యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి రెడ్డి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు..పాల్వాయి వెంకట్ రెడ్డి,మారగొని అంజయ్య గౌడ్,మేకల శ్రీనివాస్ రెడ్డి, దుబ్బ రాజశేఖర్ అయితగొని విజయ్ గౌడ్ లు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.గజ్జెల బాలరాజు గౌడ్,పందుల పాపయ్య,జీడిమెట్ల పరమేశ్, పోలే వెంకటేశ్వర్లు,రాము,జిట్టగోని మల్లేష్ యాదవ్,పందుల సురేష్,మోహన్ రెడ్డి, లు పాల్గొన్నారు.

## శివాలయములో ఘనంగా మాస కళ్యాణోత్సవం

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ప్రాచీన శివరామ ఆలయములో మాస శివరాత్రి సందర్భంగా పార్వతి పరమేశ్వరుల మాస కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది..పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం తిరందాస్ ప్రవీణ్ కుమార్, తిరందాస్ శ్రవణ్ లు కళ్యాణం తంతు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు..ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సరస్వతీ పుష్కరాల 'ముగింపు దశ'





**ఎటు చూసినా భక్తజన సంద్రంగా మారిన..**

దక్షిణ కాశీగా పిలిచే ముక్తేశ్వర సన్నిధానం కాళేశ్వరం భక్తులతో కిటికిటలాడుతోంది. సరస్వతీ పుష్కరాలు పురస్కరించుకుని సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు కాళేశ్వరానికి విచ్చేస్తున్నారు. అన్ని దారులు కాళేశ్వరం వైపే అన్నట్లుగా సాగుతుండటంతో కాళేశ్వరం నలువైపులా భక్తుల సందడే కనిపిస్తోంది. గోదావరి, ప్రాణహితలతో పాటుగా అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతి నదిలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. పితృదేవతలకు పిండ ప్రదానాలు చేస్తున్నారు. దీంతో నదీ తీరం వెంబడి ఎటు చూసినా భక్తజన సందోహమే కనిపిస్తోంది.

**నిలిచిపోతున్న వాహనాలు...**

మన రాష్ట్రం నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్?గఢ్, మహారాష్ట్ర నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నారు. మహదేవ్?పూర్ నుంచి కాళేశ్వరం వరకు దాదాపు 17 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. కాళేశ్వరం నుంచి సిరోంచా మార్గంలోనూ 6 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. గంటల సేపు ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో భక్తులు తాగునీటి కోసం అవస్థలు పడ్డారు. కొందరు వాహనాలు దిగి కిలోమీటర్ల మేర నడుస్తూ కాళేశ్వర క్షేత్రం చేరుకున్నారు.

**భారీ వర్షాలకు బురదమైన రోడ్లు..**

కాళేశ్వర పరిసర ప్రాంతాలు పూర్తిగా బురదమయంగా మారాయి. బురద కారణంగా పార్కింగ్ వద్ద వాహనాలు ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పలు వాహనాలు బురదలో దిగబడటంతో వాటిని ప్రత్యేక వాహనాలతో బయటకు తీస్తున్నారు. ఎప్పటికప్పుడు పోలీసులు అధికారులు పర్యవేక్షిస్తూ వాహనాలను పునరుద్ధరించే దిశగా చర్యలు చేపడుతున్నారు.

**సరస్వతి పుష్కరాల్లో గవర్నర్ దంపతులు..**

సరస్వతి పుష్కరాలలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ దంపతులు పాల్గొన్నారు. త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానం చేసి, కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పుష్కరాలు రాష్ట్ర సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అద్భుతమైన పుష్కర ఏర్పాట్లు చేసిందని ప్రశంసించారు. గవర్నర్ కు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ఘన స్వాగతం పలికారు. త్రివేణి సంగమం దగ్గర గవర్నర్ దంపతులు పుష్కర స్నానం మరియు ప్రత్యేక పూజ దగ్గరుండి చేపించారు.

# రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి

**ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి**

**రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలిలి**

**పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి**

**చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి**

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు**

**చౌటుప్పల్, మే 25(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు.... ఆదివారం రోజున చౌటుప్పల్ మండలంలోని స్థానిక చందన ప్లే స్కూల్లో ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు మే 21 నుండి 25 25 వరకు నిర్వహించడం జరిగింది. విద్యార్థి ఉద్యమం క్లాస్ ను కల్లూరి మల్లేశం, ఎస్ఎఫ్ఐ నిర్మాణం విశిష్టత క్లాసును తాళ్ల నాగరాజు బోధించడం జరిగింది. ఈ సందర్భంగా తాళ్ల నాగరాజు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో అధికారులను వచ్చి 16 నెలలు గడుస్తున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని నిమ్మకు నీరు ఎత్తినట్లు ఈ ప్రభుత్వం వివరిస్తుందని రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించని దద్దమ్మ ప్రభుత్వమని, విద్యాశాఖ మంత్రి లేక సమస్యలు చెప్పుకుందామంటే వినే నాథుడు లేదని , పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందని నాలుగు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్ విడుదల కాక విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని, అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రైవేట్ విద్య సంస్థలో లక్షలాది రూపాయలు దోపిడీ కొనసాగుతుందని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని చౌటుప్పల్ లో ఏర్పాటు చేస్తానని ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీని నెరవేర్చాలని, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నమని, లేనియెడల జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మెడబోయిన మమత, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు కాసుల నరేష్ ఈళ్ల రాహుల్, జిల్లా సహాయ కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు నరేందర్, భవాని శంకర్, నేహాల్, గాయత్రి, భారత్, శ్రీమాన్, సిద్దు, వరుణ్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు..



# మరకత శివలింగ నామకరణ భక్తుడు... ఆలయ పునః నిర్మాణ శ్రీకారకుడు, శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర.నరేష్ కుమార్

**పేరు వస్తుందని ఈర్ష పడిన కమిటి... గుడికి వచ్చిన భక్తులపై దౌర్జన్యం చేసిన వైనం.**

**శంకర్ పల్లి పీఎస్ లో పిర్యాదు చేసిన నరేష్... ఇష్టా రాజ్యంగా కమిటి నిర్ణయాలతో వ్యాపార కేంద్రంగా మారిన ఆలయం.**

**ఎండోన్మెంట్ అధికారులు గుడిపై సమగ్ర విచారణ చేయాలంటున్న భక్తులు.**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** పుణ్యక్షేత్రాల్లో కొలువైన ఆయా దేవుళ్లు ఎంచుకున్న భక్తుల ద్వారా వెలుగులోకి రావడం అన్నది జగమెరిగిన సత్యమైతే?.... చందిప్పలోని మరకత శివుడు కూడా శంకర్ పల్లికి చెందిన నరేష్ కుమార్ (ఆంధ్రభూమి రిపోర్టర్, సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు) ద్వారా పేరు పెట్టించుకొని వెలుగులోకి వచ్చింది నగ్న సత్యం!... భావితరం భక్తుల గుండెల్లో నిలిచి పోయే శాశ్వత సత్యం... మరకత శివలింగ నామకరణ భక్తుడు, ఆలయ పనః నిర్మాణ శ్రీకారకుడు, ధర్మకర్తగా రాష్ట్ర అవార్డ అందుకోవడం తో తెలుగు రాష్ట్రాలకు పరిచయం చేసిన నరేష్ కుమార్ సేవా ప్రస్థానం ఓ చరిత్ర... ఈ ఆలయ అభివృద్ధిలో కూలీగా, సేవకునిగా, ధర్మకర్తగా నరేష్ పడ్డ కష్టాల ఫలితమే ఈ మరకత శివలింగ సోమేశ్వర ఆలయం. వివరాల్లోకి తొంగి చూస్తే కుట్రలు దారుణాలు వెలుగు చూస్తాయి. మురికి వాతావరణంలో నిత్యపూజలు లేక శతాబ్ధాలుగా ఏ ఆదరణ లేక చీకట్లో ఓ చిన్న గదిలో ఉన్న ఓ శిలింగం చరిత్ర ఇది. శంకర్ పల్లికి చెందిన ఆర్.నరేష్ కుమార్ (సతీష్), ఆంధ్రభూమి రిపోర్టర్. తన సేవా ప్రస్థానంలో ఎల్లకొండ శివపార్వతుల ఆలయం గురించి, ఎన్కతల శనీశ్వరుని ఆలయం గురించి, మాంధాపురం శినఘాట్ గురించి ఆయా దేవుల్ల విషిష్ఠతలను తన శైలిలో వార్తలు వ్రాసి ప్రచారం చేయడంతో అవి ప్రాచుర్యం పొందాయి... ఆ తరుణంలో కీర్తి శేషులు సాయిలు కుమారుడు శ్రీరాములు తమ్ముడు నరేష్ కుమార్ తో దిక్కుమొక్కు లేకుండా ఉన్న ఈ ఆలయ దుస్థితిని చెప్పి వేరే మండలాల దేవుళ్ల గురించి రాయడం ఆపి చందిప్ప శివలింగం గురించి చెప్పడం జరిగింది. అలా 2007 లో శివరాత్రి నాడు నరేష్ కుమార్ శంకర్ పల్లి నుండి చందిప్ప గ్రామానికి వెళ్లి గుడిని వెతికి చేరుకోవడం జరిగింది. శిథిలం అయి ఉన్న ఈ చిన్న గదిలో శివలింగాన్ని చూసి అక్కడి వాతావరణం ను, దుర్గంధంను చూసి చలించి పోవడం జరిగింది. అప్పుడు అక్కడ మల్లారెడ్డి అనే వృద్ధుడు ఈ గుడి దుస్థితిని చెప్పడం జరిగింది. శిథిలమైన గోడలు, పై కప్పురాల్లు భవిష్యత్తులో జారిపడితే ఎక్కడ ఈ శివలింగం పగిలిపోతుందో అన్న బాధ నరేష్ కుమార్ కు కలిగింది. అయితే దేవుడు ఆ నరేష్ కుమార్ తో వెలుగులోకి రావాలనుకున్నాడేమో, నరేష్ కుమార్ ఆ లింగానికి ధూప దీప నైవేద్యాలక నోచుకోని చందిప్ప మరకత శివలింగం అనే పేరు పెట్టి, ఆంధ్రభూమికి వార్త వ్రాయడం, ఆ శీర్షిక ప్రచురితం కావడం జరిగింది. ఆ వార్త చదివి స్పందించిన తనికెళ్ల భరణి బంధువులు సీతమ్మ, కళ్యాణి, సనత్ కుమార్ మరియి పూజారి సాబశివ మూర్తీలు చందిప్పకు వెళ్లారు. ఆ గ్రామస్తుడు బాలయ్య శంకర్ పల్లికి వచ్చి వారికి నన్ను పరిచయం చేయడం జరిగింది. శతాబ్దాలుగా శాస్త్రోత్తంగా పూజలు, అభిషేకాలు లేక పోవడంతో స్వామికి మహా రుద్రాభిషేకం చేసి ప్రసాదాలు వండి గ్రామస్తులకు పంచడం జరిగింది. ఆ బ్రాహ్మణులు బ్రహ్మీ ముహూర్తంలో పూజలు చేస్తుంటే ఆ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి నిధుల కోసం పూజలు చేస్తున్నారా అని వారందరిని తిట్టడంతో బ్రాహ్మణ ధూషణ జరిగిన గ్రామంలో మేము ఒక్క నిముషం కూడా ఉండమని మనస్థాపంతో వెల్లిపోవడం జరిగింది. అప్పుడు నరేష్ కుమార్ ఆ గ్రామ పూజారి బుచ్చప్పను కలిసి పరిచయం చేసుకున్నాడు. ప్రతీ పర్వదినంలో, పౌర్ణమికి గుడిలో దీపం పెట్టి పూజలు చేయమని, అందుకు తగిన సహాయం నేను చేస్తానని చెప్పడం తో బుచ్చప్ప అంగీకరించి పాటించడం జరిగింది. అలా 5 సంవత్సరాలు బుచ్చప్పతో కలిసి నరేష్ కుమార్ పూజలు చేస్తున్న తరుణంలో అక్కడ అభిషేకానికి కూడా కనీస నీటి వసతి లేక పోవడంతో శంకర్ పల్లి నుండి నీటిని తీసుకెల్లే వాడు. ఒక్కో సారి బుచ్చప్ప తన ఇంటి నుండి తీసుకొచ్చేవాడు. ఈ నేపథ్యంలో చందిప్ప కెల్లిన ప్రతీ సారి నరేష్ గ్రామస్తులతో దేవుని భక్తి గురించి వివరిస్తూ వారిని చైతన్య పరిచినా కూడా వారిలో ఆ గుడి అభివృద్ధి పట్ల ఫలితం కానరాలేదు.... అప్పుడు శంకర్ పల్లి లోని అయ్యప్ప గుడి వద్ద వీడియో రావును కలిసి ఈ శివలింగం



ఫోటోలను చూపి అక్కడి పరిస్థితిని వివరిస్తున్నప్పుడు, సురేందర్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ అక్కడే ఉన్నాడు. అలా వీడియో రావును ఆ ఊరికి నరేష్ తీసుకెల్లి చూయించి గుడి నిర్మాణానికి నాంది పలికాడు. అధికారులకు కూడా ఎమ్మార్వో వసంత కుమారికి రాత పూర్వకంగా నరేష్ కుమార్ లెటర్ ఇవ్వడం జరిగింది. చందిప్ప గ్రామానికి చెందిన శేఖర్ రెడ్డిని కలిసి రావు సార్ తో గుడి కట్టిస్తానని చెప్పి కొద్ది మంది గ్రామస్తులను ఏకం చేసి ఆరు నెలలో గుడి నిర్మాణ పూర్తి చేయడం జరిగింది. అసంపూర్తిగా ఉన్న గుడికి టేకు తలుపులను (రూ.10వేలు) శంకర్ పల్లి సబ్ రిజిస్టార్ విఠల్ గౌడ్ తో అప్పట్లో పెట్టించడం జరిగింది. అలా ప్రతీ అవసరాన్ని గుర్తిస్తూ నరేష్ సొంత ఖర్చులు భరిస్తూ రాత్రి పగలు ఆలయ అభివృద్ధికి కష్టపడ్డాడు. కొంత వరకు మాత్రమే గ్రామస్తులు ఆ ఊరి వెంచర్ల యజమానులతో సహాయం అందించారు. అయినప్పటికి ఇంకా అనేక అవసరాలు ఉన్నాయి. ముఖ్యంగా గ్రామస్తలు రోజు గుడికి వచ్చి పూజలు చేయడం ఆశించినంతగా జరుగడం లేదు. ఈ నేపథ్యంలో నరేష్ కుమార్ మదిలో ఓ ఆలోచన తట్టింది. గుడి కట్టడానికి 5 సంవత్సరాలు పట్టింది, కాబట్టి 5 సార్లు గుడికి వస్తే కోరికలు నెరవేరుతాయని తన స్నేహితులతో, బంధువులతో, అధికారులతో చెప్పి పూజలు అభిషేకాలు చేయించడం ప్రారంభించారు. ఈ దైవ కార్యక్రమం జయప్రదం కావాలని కాలజ్ఞాన పురుషుడు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామిగారి మఠానికి వెళ్లి మొట్ట మొదటి సారిగా తయారు చేసిన మరకత శివలింగం స్టికర్ ను స్వామి సమాధిపై పెటించి వేడుకోవడం జరిగింది. అలా సుగంధి పరిమళాలతో, పంచామృతంతో, పల్ల రసాలతో, తామర పువ్వులతో పూజలు చేయించే ప్రణాళికలను రూపొందించారు. భక్తులకు తెలియడానికి బ్యానర్లను బోర్డులను శంకర్ పల్లిలో ఏర్పాటు చేశారు. శిథిలమై ఉన్న ఈ గుడికి అప్పట్లో జైరాంరెడ్డ, ప్రేమ్ కుమార్ గౌడ్, పరమేశ్ తదితరులను తీసుకెళ్లి స్వామికి పూజలు చేయడం జరిగేది. అందుకు ఆ గ్రామంలోని రాము, శ్రీను, రాజేందర్ రెడ్డి తో పాటు స్థానికి విధ్యార్థలు కూడా సహకరించే వారు. అధికారులతో రోడ్డును, విద్యుత్ సౌకర్యాలను కూడా చేయించారు. గుడికి వచ్చిన భక్తులు మంత్రోచ్చరణలతో సంతృప్తి చెందాలని పూజారి బుచ్చప్ప బంధువలైన శంకరాచారి, కేదారి చారీలను ఎల్లకొండ గ్రామం నుండి శంకర్ పల్లికి తీసుకొచ్చి పూజలు చేయించారు. ఒక్కోసారి బ్రహ్మీ ముహూర్తంలో కూడా సేవలందిచడం జరిగింద. తనకు తెలిసిన బ్రాహ్మణులను ఆంధ్రావారిని కలిసి పిలిచుకొని పూజలు చేయించారు. వేద పండితులు రాజగోపాల్ శర్మ, సురేష్ శర్మ, డాక్టర్ కే.ఎస్.శర్మలతో యజాలు, హెూమాలు, భజనలు, చేయించి గ్రామస్తులకు దైవ భక్తి అంటే చూపారు. అయితే కొందరు అధికారం కోసం, డబ్బు కోసం పనిచేస్తారు. కాని నరేష్ మాత్రం పేరు కోసం, సేవ కోసం ఇలాంటి పురాతన ఆలయాలను వెలికి తీసి, హిందూ ధర్మాన్ని కాపాడాలని, దైవ భక్తిని అందరిలో పెంపొందించాలని ఆరాట పడడటమే కాక సనాతన ధర్మాన్ని భావి తరానికి అందించాలని పని చేయడం అతన పూర్వజన్మ సుకృతం కావచ్చు.




## కిషన్ రెడ్డి కి వినతి పత్రం అందజేత

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల ఎన్ హెచ్ 65 రోడ్డు విస్తరణ ప్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ సంబంధించిన అండర్ పాసింగ్ ఏర్పాటు చేయాలని బస్టాండ్ , వనిపాకల వెళ్లే రోడ్డు అండర్ పాసింగ్ నిర్మించాలి అని చిట్యాల బిజెపి నాయకులు కేంద్ర మంత్రి మరియు తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి చిట్యాల పట్టణ వివిధ పార్టీ నాయకులు వ్యాపారస్తులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది విషయాన్ని పూర్తిగా అర్థమయ్యే విధంగా మంత్రి కిషన్ రెడ్డి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో గుండాల నరేష్ గౌడ్, మాస శ్రీనివాస్, రుద్రవరం లింగస్వామి, పరమేష్,కందాటి చంద్రారెడ్డి, ఆగు అశోక్ బీఆర్ఎస్ నాయకులు వ్యాపారులు గడ్డం గోవర్ధన్, గంజి శ్రీరామ్, వెంకన్న, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ పాత్రికేయుని మరణం సమాజానికి తీరని లోటు: ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్

**మందమర్రి టౌన్ మే 25 క్రైమ్ మిర్రర్:** తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ పాత్రికేయులు ఎండి మునీర్ అనారోగ్యం కారణం చేత హైదరాబాదులో చికిత్స పొందుతూ మరణించారని ఆదివారం మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ లో విలేకరులు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన మునీర్ చిన్నతనం నుండే ఉద్యమ బాటలో పయనించి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఉద్యమించారాని అన్నారు. సింగరేణి సంస్థలో క్లర్క్ గా పని చేస్తూ కార్మికుల పక్షాన ఉంటూ ఎలాంటి సమస్యలు వచ్చిన యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే వారిని తెలిపారు. సింగరేణి ప్రాంతంలోని దొరల దౌర్జన్యానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి ప్రజల సమస్యలను తీర్చే వారని చెప్పారు. సకల జనుల సమ్మె కాలంలో కార్మికులందరినీ ఒక తాటికి తీసుకువచ్చి సకల జనుల సమ్మె విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారని సూచించారు. మునీరు మరణం పాత్రికేయ రంగానికే గాక తెలంగాణ సమాజానికి తీరని లోటని చివరి వరకు పాత్రికేయులుగానే కొనసాగుతూ అనేక సామాజిక అంశాలను విశ్లేషిస్తూ ప్రజాసేవ చేశారన్నారు. ఆయన అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు బి శ్రీనివాస్, రహమత్ ఖాన్, సలాం, ముకుంద, సతీష్, సంతోష్, సారంగపాణి, రాజ్ కుమార్, దేవేందర్, శ్రీనివాస్, నరేష్, శంకర్, క్రాంతి, సమ్మయ్య, నరేష్, రామ్ వేణు తదితరులు పాల్గొన్నారు.





# తుర్క కాశ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని

**టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి వినతి పత్రం అందచేసిన బడేసాబ్**

**సంస్థాన్ నారాయణపూర్,మే 25(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర తుర్క కాశ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గాంధీ భవన్ లో తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి వినతి పత్రం అందజేశారు.అనంతరం మహేష్ కుమార్ గౌడ్ తో బడేసాబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి తుర్క కాశ కార్మికుల కీలక పాత్ర పోషించిందనీ ప్రజా పాలనలోనైన మా కార్మికుల సమస్యల్ని ప్రభుత్వం గుర్తించి తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అతి పేదరికంలో మగ్గుతున్న కార్మికులు ఎవరైనా ఉన్నారు అంటే అది తుర్క కాశ కార్మికులే అని అన్నారు.మండే ఎండలో బ్రతకలేక బండలు కొట్టుకుంటూ ప్రమాదాలకు గురవుతూ జీవనం కొనసాగిస్తు కుటుంబాన్ని పోషిస్తున్నారనీ, మా బ్రతుకులు మారాలంటే మాకు ప్రత్యేక తుర్క కాశ కార్పొరేషన్ ఏర్పాటు చేసి మా కార్మికులు అభివృద్ధికి కృషి చేయాలి అని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా రాబోయే రోజుల్లో శాసన మండలి సమావేశాలలో తుర్క కాశ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మా కార్మికుల పక్షాన నిలబడి మీ గొంతు బలంగా వినిపించాలి అని మహేష్ కుమార్ గౌడ్ కి విజ్ఞప్తి చేశారు.అనంతరం టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రంలో తుర్క కాశ కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని బడేసాబ్ కి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జానీ,సయ్యద్ ఇమామ్ పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన భాజపా నేతలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ప్రధాని మోడీ దేశ ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ 122వ కార్యక్రమానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపిన బిజెపి రాష్ట్ర



సీనియర్ నేత మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి. ఈ మన్ కి బాత్ కార్యక్రమాన్ని ఆవుల సత్తయ్య నివాసంలో బిజెపి నేతలతో వీక్షించారు. ఈ కార్యక్రమం సందర్భంగా కొలను శంకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలతో మమేకం కావాలనే లక్ష్యంతో మోడీ ఈ కార్యక్రమాన్ని చేపట్టారని దేశం కోసం యావత్ దేశ ప్రజలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వర్, ముఖేష్ ముదిరాజ్, సత్తయ్య, సుధాకర్, మల్లికార్జున్, గోపి, ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.




# బడిబాట పట్టేనా...?

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** సర్కారు బడుల బలోపేతం కోసం ప్రభుత్వం ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఏటా చేపడుతుంది. ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం జూన్ 6 నుంచి 19 వరకు ప్రత్యేక కార్యక్రమాలను ఖరారు చేసింది. కొత్తగా చేరే వారితో పాటు బడిబయటి పిల్లల్ని పాఠశాలలో చేర్పించడమే ప్రధాన లక్ష్యం. గతేడాది నెల పాటు నిర్వహించినా ఆశించిన ప్రగతి సాధించలేదు. ప్రైవేట్‌లోనే విద్యార్థులు అధిక సంఖ్యలో చేరారు. అయితే ఈ ఏడాది ప్రభుత్వం సర్కారు బడులపై ప్రత్యేక దృష్టి సారించింది. మౌలిక వసతుల కల్పనతో పాటు ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులు చేపట్టింది. మెగా డీఎస్సీద్వారా ఖాళీ పోస్టులను భర్తీ చేసింది. ప్రస్తుతం ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ప్రణాళిక సిద్ధం చేసింది. పక్షం పాటు పండగ వాతావరణం కల్పించేలా ప్రణాళిక రూపొందించింది. అయితే విద్యార్థులు ఈ ఏడాది ఏ మేరకు సర్కారు బడుల్లో చేరుతారో వేచి చూడాల్సిందే.

**బడిబయట పిల్లలు చేరేనా...!**

ఏటా విద్యా సంవత్సరం ఆరంభంలో విద్యాశాఖ పలు కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ డ్రాపౌట్ సంఖ్య మాత్రం తగ్గడం లేదు. బడిబయట పిల్లల్ని బడిలో చేర్పించినా మళ్లీ చెత్తకుప్పల వెంట, హెూటళ్లు, లాడ్జీలు, తదితర పరిశ్రమల్లో పనిచేస్తూనే ఉన్నారు. వారం, పది రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించినా అనుబంధ శాఖలు పట్టించుకోకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారవుతుందని పలువురు పేర్కొంటున్నారు. అధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో 500కు పైగా బడిబయట పిల్లలు ఉన్నట్లు చెబుతున్నారు. అనధికారికంగా ఈ సంఖ్య వెయ్యికి పైనే ఉంటుందని సమాచారం. ఇదిలా ఉండగా

# పకడ్బందీగా నిర్వహిస్తాం..!



బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తాం. బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి సర్కారు బడిలో చేర్పించేలా చర్యలు చేపడతాం. జూన్ 6 నుంచి 19 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడుల్లోనే చేర్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారు. నాణ్యమైన విద్య అందుతుంది.

**రేణుక దేవి -డిఈఓ.. వికారాబాద్..!**

పిల్లల తల్లిదండ్రులను ఒప్పించి పాఠశాలల్లో చేర్పించేందుకు ఉపాధ్యాయులు సన్నద్ధమవుతున్నారు.

**లక్ష్యం నెరవేరేనా...!**


సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇప్పటికే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విస్తృతంగా ప్రచారం చేపడుతున్నాయి. తల్లిదండ్రులను మభ్యపెట్టి తమ పాఠశాలల్లో చేర్పించుకుంటున్నారు. గతేడాది ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేట్‌లోనే అడ్మిషన్లు అధికంగా కావడం గమనార్హం. ఈ ఏడాదైనా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందా అని పలువురు చర్చించుకుంటున్నారు.

**బడిబాటతో ప్రజల్లోకి...!**

వచ్చేనెల12 నుంచి స్కూళ్లు రీఓపెన్ కానున్నాయి. ఈ నేపథ్యంలో సర్కారు బడుల్లో అడ్మిషన్ల పెంపు కోసం జూన్ 6 నుంచి 19 వరకూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ ఏడాది నిర్వహించే బడిబాటలో ఐసిడిఎస్,ఐకేపీ, సీసీ,ఏపీఎం, ఏఏపీసి సభ్యులు,ఓల్డ్ స్టూడెంట్లనూ కూడా ఇన్వాల్వ్ చేస్తున్నారు. సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు అందిస్తున్న పుస్తకాలు,నోట్ బుక్స్, మిడ్ డే మీల్స్,యూనిఫామ్స్,వర్క్ బుక్స్ వివరాలను బడిబాటలో పేరెంట్స్ కు వివరించనున్నారు.

# నేనావత్ వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర్, మే 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్ర పరిధిలోని మూడుగుడిసెల తండా కు చెందిన జగన్ నాయక్- జిజి దంపతుల కుమార్తె హరిత- శ్రీకాంత్ నాయక్ దంపతుల వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహా మారుగోని శంకర్ గౌడ్, బానోతు కిరణ్, తండ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# సిపిఐ మర్రిగూడ మండల మహాసభను జయప్రదం చేయండి

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల కేంద్రంలో జూన్ 6న జరుగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ మండల 15వ మహాసభను జయప్రదం చేయాలని, సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షంరెడ్డి అన్నారు.. ఆదివారం సిపిఐ కార్యాలయంలో మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరిస్తూ, పేద మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం పార్టీ పాటుపడుతుందన్నారు..ఈ మహాసభను సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి ప్రారంభిస్తారని, ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొంటాన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి సిపిఐ ప్రతినిధులు పాల్గొంటారని, ఈ మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్, కార్యవర్గ సభ్యులు బుర్ర శేఖర్, ఎరకల నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



# వీరన్నగుట్ట పార్కు అభివృద్ధికి రఘువీర్ రెడ్డి సహాయం

**30 వేల రూపాయల స్వంత నిధులతో పార్కు అభివృద్ధికి ముందడుగు**

**ఎల్బీనగర్, మే 25 (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట కాలనీ అభివృద్ధి చర్యల్లో భాగంగా, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సీనియర్ నేత జక్కిడి రఘువీర్ రెడ్డి ఆదివారం కాలనీలో పర్యటించారు. కాలనీలోని పార్కు స్థలం అభివృద్ధి కోసం స్వంత నిధుల నుంచి రూ.30,000ని అందజేసి, అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షించారు. జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ నిధులు వినియోగించనున్నట్టు తెలిపారు. కాలనీవాసులతో కలిసి భూమి సమతలీకరణ, పార్కు అభివృద్ధి మొదలైన పనుల్లో ఆయన పాల్గొనడం స్థానికుల మన్నన పొందింది. ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ, “వీరన్నగుట్ట పార్క్ చిన్నదైనా ఎంతో మందికి ఉపయుక్తంగా మారేలా అభివృద్ధి చేసేందుకు నా వంతు సహాయం అందజేశాను. ఇది నా సామాజిక బాధ్యతగా భావిస్తున్నాను” అన్నారు.

**డ్రైనేజీ సమస్యలపై చర్యలు**

వీరన్నగుట్ట కాలనీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలో ఎదురవుతున్న డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన రఘువీర్ రెడ్డి, ప్రస్తుతం జరుగుతున్న ఔట్లెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. “ఈ సమస్యలన్నీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాను. వాటి పరిష్కారం కోసం కృషి చేస్తాను” అని హామీ ఇచ్చారు.

**కలిసికట్టుగా అభివృద్ధి వైపు**

కాలనీవాసులు తమ సమస్యలు వివరంగా రఘువీర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన ఆయన, తాను ప్రతినిధిగా వ్యవహరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి శీఘ్ర పరిష్కారం కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

**ప్రజల్లో నమ్మకాన్ని సంపాదించిన నాయకత్వం**

వాతావరణ అనుకూలతలే కాకుండా, సదుపాయాల పరంగా కూడా అభివృద్ధి చెందుతున్న వీరన్నగుట్ట కాలనీలో రఘువీర్ రెడ్డి తీసుకున్న ఈ పిలుపు స్థానిక ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించింది. పార్కు అభివృద్ధి విషయంలో తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# అనుమతులు లేకుండా అక్రమంగా ఫంక్షన్ హాలు నిర్మాణం



(మొదటి పేజీ తరువాయి)



మెదక్ జిల్లా, నర్సాపూర్ మండలం లోని లింగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీ లక్ష్మి గార్డెన్ పేరుతో నిర్మానాలు చేపట్టారు. అయితే ఇట్టి ఫంక్షన్ హాల్ కి ప్రభుత్వంద నుండి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని అధికారులే చెబుతున్నారు. ఈ ఫంక్షన్ హాల్ సుమారు 5 ఎకరాల్లో ఉండొచ్చని అంచనా. అయితే ఈ ఫంక్షన్ హాల్ నిర్మించిన భూమి వ్యవసాయ భూమి, దీనిలో లావణ్య పట్టా కూడ ఉన్నట్టు గ్రామస్తులు తెలిపారు. అయితే కమెర్సిల్ నిర్మాణాలు చేపడితే నాల పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. కాని సదరు ఫంక్షన్ హాల్ యజమాని తనకున్న పలుకుబడితో ఎలాంటి అనుమతులు తీసుకోలేదని తెలుస్తుంది. కాగ ఆ ఫంక్షన్ హాల్ యజమానికి అధికారులు 3 సార్లు నోటీసులు కూడ ఇచ్చి నట్లు సమాచారం. ఆ నోటీసులకి ఇంతవరకు ఫంక్షన్ హాల్ యజమాని కనీసం సమాధానం కూడ చెప్పలేదని తెలిసింది. దానికి తోడు ఆయనకు రాజకీయ అండదండలు బాగానే ఉన్నట్లు తెలుస్తుంది. రాజకీయ నాయకులకు భయపడి అధికారులు చర్యలకు జంకు తున్నారు. అధికారులు ఆ ఫంక్షన్ హాల్ నిర్మాణాలు హెచ్ఎమ్డిఎ పదిలోనిది అంటూ బుకాయిస్తున్నారు. సామాన్య మధ్యతరగతి ప్రజలు తన సొంత స్థలంలో చిన్న ఇల్లు కడితేనే అనుమతుల కొరకు రాదంతం చేసే అధికారులు ఈ ఫంక్షన్ హాల్ విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నారు. అధికారులు రాజకీయ నాయకులకు భయ పడుతున్నారా..?, లేక ఫంక్షన్ హాల్ యజమాని తొ ఏదైనా ఆమ్యా.. ఆమ్యాలతొ మౌనం పాటిస్తున్నారా..? అని గ్రామస్తులు పలు అనుమానాలు రేకెత్తిస్తున్నారు. గత 5 సంవత్సరాలుగా ఆ ఫంక్షన్ హాల్ నిర్వస్తున్నారు. యావరేజ్ గా నెలకు 3 శుభకార్యాలు జరిగిన సంవత్సరంలో ఒక 36 శుభకార్యాలు అవుతాయి. ఒక ఫంక్షన్ కి లక్ష రూపాయలు వేసుకున్న రూ.36 లక్షలు ఆదాయం వస్తుంది. అయితే మరీ వచ్చె ఆదాయం పై పన్నులు ఎవరికి చెల్లిస్తున్నారు. గ్రామ పంచాయతీ కి ఎంత పన్ను చెల్లిస్తున్నారని గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా అధికారులు నిర్లక్ష్యం కారణంగా గ్రామ పంచాయతీ ఖజానాకు భారీ గండి పడుతున్నది. ఇప్పకికైనా అధికారులు చర్యలు తీసుకుంటారో అదే నిద్రావస్థలో కొనసాగుతారో వేచి చూడాలి మరి.

**పంచాయతీ కార్యదర్శి అనిత వివరణ:**

లింగాపూర్ ఫంక్షన్ హాల్ గురించి గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిత ను క్రైమ్ మిర్రర్ ప్రతినిధి వివరణ కోరగా తాను రాక ముందే ఆ ఫంక్షన్ హాల్ నిర్మించారని అయినా కూడ తాను ఇప్పటి వరకు 3 నోటీసులు ఇచ్చానని చెప్పారు. అయితే ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెల్లానని చెప్పారు. ఉన్నతాధికారులు నుండి ఆదేశాలు వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని అనిత చెప్పారు.






# సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు ఎత్తివేత మానుకోవాలి

**గురుకుల కళాశాల ఎత్తివేత దళిత విద్యార్థులకు తీవ్ర నష్టం**

**కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నరసింహులు**



**కల్వ్ ర.(క్రైమ్ మిర్రర్):** సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్ కళాశాలలు ఎత్తివేత నిర్ణయాని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వ అనాలోచిత విధానాలతో దళిత పేద విద్యార్థులకు తీవ్రని నష్టం జరుగుతుందని కెవిపియఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు నారాయణఖేడ్ లో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కార్యకర్తల సమావేశం జరిగింది.. ఈసందర్భంగా కొటారి నర్సింలు మాట్లాడుతూ రాష్ట్రంలోని 11 జిల్లాల్లో 12 సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్మీడియట్ కళాశాలలను ఎత్తివేతకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయంతో ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. జిల్లాలో రాయికోడ్ గురుకుల కళాశాలను ఎత్తివేత, కొండాపూర్ బైపిసి, జహీరాబాద్ ఎమ్మెల్సి, సింగూర్ ఒకే, హత్నూర ఫార్మా టెక్నాలజీ, బైపీసీ గ్రూపుల ఎత్తి వేతకు ప్రయత్నిస్తుందని అన్నారు. దీంతో పేద మంది విద్యార్థులు తీవ్ర నష్ట పోతారని అన్నారు. కళాశాలలు కోర్సుల ఎత్తివేతను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం తప్పదని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సమావేశంలో కెవిపిఎస్, సామాజిక సంఘం నాయకులు కొటారి లలాప్ప, నాందేవ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు..

## హైదర్ గూడలో ఘనంగా ముగిసిన ప్రణవ భక్త సమాజం శతాబ్ది ఉత్సవాలు





**రాజేంద్రనగర్, (క్రైమ్ మిర్రర్):** పూర్ణాహుతి, గణపతి సహిత రుద్రహోమం, మహాత్ముల దివ్య ప్రవచనం లతో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ హైదర్గూడా హైందవ నగర్ ప్రణవ భక్త సమాజం ఏకశత పంచోత్తర మహోత్సవాలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. శుక్రవారం నుంచి మూడు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాలలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలు నిర్వహించారు. నిత్యాన్నదానంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరి రోజు ఆదివారం నాడు శ్రీశ్రీశ్రీ పరిశుద్ధానందగిరి స్వామీ, శంకరానందగిరి స్వామి, వీరానంద బ్రహ్మచారి దివ్య ప్రవచనములు భక్తులను అలరించాయి. ప్రణవభక్త సమాజం అధ్యక్షులు మోంద్ర నరసింహ, ఇతర బాధ్యులు పుస్తకాల అశోక్, బర్ల మల్లారెడ్డి, కొండమీది హరినాథ్, ఎన్.బి. హరినాథ్, ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి, కౌలన్ సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వరరావు, మొంద్ర కొమురయ్య తదితరులను రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ తదితరులు సన్మానించారు. శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన సమాజం నిర్వాహకులను ఆయన అభినందించారు మూడు రోజుల ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం సహకరించిన యువకులను ప్రణవ భక్త సమాజం నిర్వాహకులు సన్మానించారు.

# చేవెళ్లలో జన సేవాదళ్ శిక్షణ శిబిరం ప్రారంభం

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సిపిఐ రాష్ట్రస్థాయి జనసేవదళ్ శిక్షణ శిబిరాన్ని సోమవారం ప్రారంభం అవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ పాల్గొంటారని తెలిపారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సిపిఐ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు ప్రారంభించిన జన సేవా దళ్ కార్యక్రమాన్ని భారీ విపత్తులు జరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు వారికి అండగా సహాయ కార్యక్రమాలలో పాల్గొని సేవా కార్యక్రమాలు చేస్తారని తెలిపారు. మతోన్మాద మూకలు ప్రజల మధ్య చీరికలు తెచ్చి విచ్చినానికి పాల్పడినప్పుడు మతోన్మాదులకు వ్యతిరేకంగా జనసేవ దళ్ కార్యకర్తలు అండగా నిలబడతారని అన్నారు. చేవెళ్ల



మున్సిపల్ కేంద్రంలో ఆరు రోజులపాటు జరిగే జనసేవా దళ్ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర అగ్ర నాయకులతోపాటు జిల్లా నాయకులు పాల్గొంటారని కావున కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పార్వతాలను కే రామస్వామి పాల్గొన్నారు.



## ప్రతి కాలనీలో ప్రజలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే లక్ష్యం

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**

**కుత్బుల్లాపూర్ (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లిలోని 15వ వార్డు ప్రణీత్ ఫ్లోరా కాలనీ సభ్యుల 15వ వార్డు మాజీ కౌన్సిలర్ భారత్ కుమార్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ వారు మర్యాదపూర్వకంగా శంభీపూర్ కార్యాలయంలో కలిసారు. ఇటీవల వారి కాలనీలో మంచినీటి కనెక్షన్లు ఏర్పాటు చేయించిన సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి కాలనీలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం అని తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ నాగమణి, వైస్ ప్రెసిడెంట్ హరీష్, సభ్యులు పెద్దినేని, నాగరాజు, ఫ్లోరా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కోలాన్ హనుమంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గాజులరామారం దేవ భూమి నగర్ కమిటీ సభ్యులు"



**కుత్బుల్లాపూర్ మే 25(ప్రజా జ్యోతి) :** 125 డివిజన్ గాజులరామారం దేవ భూమి నగర్ కమిటీ సభ్యుల బృందం, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలాన్ హనుమంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, పార్టీ కార్యక్రమాలు, ప్రజాసమస్యలు మరియు స్థానిక అభివృద్ధి అంశాలపై చర్చ జరిపారు. ఈ సందర్భంగా వారు పార్టీ ఆదేశాలకు కట్టుబడి పనిచేసే విధంగా తమ నిబద్ధతను వ్యక్తపరిచారు. కోలాన్ హనుమంత్ రెడ్డి నాయకత్వం, మార్గదర్శనంపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్తు కార్యాచరణపై అవగాహన పొందారు.

ఎస్సీ స్మశాన వాటికలో వసతుల కల్పనకు కృషి

## జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు (క్రైమ్ మిర్రర్):** మనసురాబాద్ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ కుంట్లూర్ రోడ్డులో ఉన్న ఎస్సీ స్మశాన వాటికలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి హయత్ నగర్ ఎస్సీ గ్రామ పెద్దలతో కలిసి పర్యటించి అక్కడ కావాల్సిన వసతులను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ స్మశాన వాటికలో అన్ని రకాల వసతులు స్నానపు గదులు, నీటి సౌకర్యం, మూత్రశాలలు, మెయిన్ గేట్, హైమాస్ట్ లైట్లు, విద్యుత్ దహన శాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న పనుల ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూరి, సత్యనారాయణ, నర్సింహా, జంగయ్య, వెంకటేష్ మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్లాపూర్ మాజీ సర్పంచ్,ఉప సర్పంచ్ లు కాంగ్రెస్ లోనే కొనసాగింపు



- పార్టీ కోసం పని చేయండి మీకోసం నేనున్నానంటూ

-కార్యకర్తలకు అభయమిచ్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ (క్రైమ్ మిర్రర్ ):తాండూర్ మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నందిని గౌడ్, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీలో తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇట్టి విషయం తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి వెళ్లడంతో యాదయ్య ను మాట్లాడిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి యాదయ్య నువ్వు పార్టీని వీడాల్సిన అవసరం లేదని పార్టీ కోసం పని చేయాల్సిన కార్యకర్తలు వెనకడుగు వేయడం సరైన పద్ధతి కాదని స్వయంగా చెప్పడంతో రాజీనామా చేసిన యాదయ్య గౌడ్ వెనక్కి తగ్గారు. ఆదివారం రోజు అల్లాపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ కి చెందిన ఒక్క కార్యకర్త కూడ పార్టీని వీడవద్దని కార్యకర్తలకు ఏ అవసరం వచ్చిన తాను ఉన్నానని భరోసా కల్పించారు. పార్టీలో గ్రామ స్థాయిలో ఉన్న కార్యకర్తలే ముఖ్యమైన వ్యక్తులుగా భావిస్తున్నామని చెప్పారు. అంతేకానీ పార్టీకి రాజీనామా చేయడం కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి దూరం అవ్వడం సమంజసం కాదని చెప్పారు. తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన సమయంలో నా విజయం కోసం పనిచేసిన మీకు నేను ఎల్లపుడు అండగా ఉంటానని స్వయంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అల్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ యాదయ్య గౌడ్ కు భరోసా కల్పించారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాల కోసం ఎప్పుడైనా తన వద్దకు రావచ్చని భరోసా కల్పించారు. ఎవరో ఏదేదో చెబుతున్నారని అనవసరంగా ఇబ్బందులకు గురి కావద్దని చెప్పారు. ముఖ్యంగా పార్టీ కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విషయంలో ముందుండి నడిపించాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. ఎమ్మెల్యే నివాసంలో కలిసిన వారిలో అల్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రెడ్డి, వీరయ్య గౌడ్,కృష్ణ రెడ్డి, ప్రశాంత్ గౌడ్.బి రమేష్,శ్రావణ్ గౌడ్, మోహన్ రాథోడ్, నారాయణ చారి మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఉన్నారు.

# తాండూర్ లో కాంగ్రెస్ పార్టీ మూడు ముక్కలాట అనేది అవాస్తవం

- కాంగ్రెస్ పార్టీ అంటే ఒక కుటుంబం లాంటిది
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకే నామినేటెడ్ పదవులకు అవకాశం ఇచ్చారు
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కొత్త పాత తేడా లేకుండా సముచిత స్థానం కల్పిస్తున్నారు
- బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి



బషీరాబాద్ (క్రైమ్ మిర్రర్ ):బషీరాబాద్ మండల మార్కెట్ చైర్మన్ జి మాధవరెడ్డి ఆదివారం రోజు ఒక ప్రకటనలోమాట్లాడుతూ తాండూరులో కాంగ్రెస్ పార్టీ మూడు ముక్కలాట అనేది ఒక పత్రికలో రావడం జరిగింది అది అవాస్తవం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఒక కుటుంబం లాంటిది, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి కొత్త పాత తేడా లేకుండా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు సముచిత స్థానం గౌరవం కల్పించారు. తాండూర్ నియోజకవర్గంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులకే మార్కెట్ కమిటీ, చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లుగా, దేవాదాయ శాఖ చైర్మన్లుగా, సభ్యులకు అవకాశం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి కష్టపడ్డ వారికి కూడా భవిష్యత్తులో మంచి అవకాశం ఇస్తామని ఎమ్మెల్యే అన్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యేనాయకత్వంలో తాండూర్ నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ స్థానాలు గెలిపించే విధంగా కృషి చేస్తామని అన్నారు. పార్టీ ఆదేశాల ప్రకారంగా మండల గ్రామ పార్టీ నిర్మాణ కమిటీలో సీనియర్ కాంగ్రెస్ వారికి సముచిత స్థానం కల్పిస్తామనిఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారని మార్కెట్ చైర్మన్ జి మాధవరెడ్డి అన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు

చేర్యాల,(క్రైమ్ మిర్రర్ ):చేర్యాల పట్టణకేంద్రంలో సీడ్స్ %ద% ఫర్టిలైజర్ షాప్ లలో తనిఖీలు నిర్వహించారు చేర్యాల సీఐ శ్రీను, మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్, ఏఈఓ ప్రవీణ్, రవలి,ప్రొబిషనర్ ఎస్ఐ సమత.ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మరియు ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా లక్కీ బ్రిస్తో కేఫ్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం

ఎల్బీనగర్ (క్రైమ్ మిర్రర్ ): బాలాపూర్ చౌరస్తా పరిధిలో బజాజ్ ఎలక్ట్రానిక్ పరిధిలో నూతనంగా ప్రారంభోత్సవమైన లక్కీ బిస్ట్రో రెస్టారెంట్ ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా యాజమాన్యం వారు మాట్లాడుతూ కస్టమర్లే దేవుళ్ళుగా భావించి ప్రారంభోత్సవం చేసినారు చక్కటి శాకాహార మాంసాహార భోజనాలు తో పాటు కేఫ్ కి సంబంధించిన చక్కటి రుచికరమైన బిస్కెట్స్ అన్ని రకాల ఫుడ్ ఐటమ్స్ ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు మన తెలుగు వారి వంటలు మన ఇంటిలోనే చేసుకునే తినే విధంగా రుచులు ఉంటాయని లక్కీ రెస్టారెంట్ యాజమాన్యం అన్నారు సామాన్యుడికి అందుబాటులో ఉండే ధరలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో సి చంద్రకాంత్ శ్రీకాంత్ నర్సింగ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

# స్వేరో ఆధ్వర్యంలో ఘనంగా విక్టరీ డే

...స్వేరో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోర్ర సురేష్ కుమార్

చిన్నకోడూర్, (క్రైమ్ మిర్రర్ ): మండల పరిధి అనంతసాగర్ గ్రామంలో స్వేరో ఆధ్వర్యంలో ఘనంగా విక్టరీ డే ను నిర్వహించారు .ఈ సందర్భంగా స్వేరో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోర్ర .సురేష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ముఖ్యంగా దళిత బహుజన సమాజాల సామాజిక న్యాయ పోరాటంలో ఒక బంగారు ఘట్టం. ఈరోజు విక్టరీ డే గా జరుపుకోవడం జరిగిందన్నారు. కేవలం ఒక విజయం దినోత్సవం కాదు. అణచివేతకు గురైన సమాజాల నుంచి వచ్చిన బాలికలు అసాధ్యాన్ని సాధించిన గొప్ప సందేశాన్ని ప్రపంచానికి అందించిన ఈరోజు. మలవతు పూర్ణ ,సాధనపల్లి ఆనంద్ కుమార్ అనేఇద్దరు స్వేరో విద్యార్థులు ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం ఎవరెస్టును అందించి. చరిత్ర సృష్టించారు. చేరో విక్టరీ డే కేవలం జ్ఞాపకాల పరిమితం కాకుండా. స్ఫూర్తిదాయకంగా చర్యల ద్వారా గ్రామాలలో తండాలలో పట్టణాలలో పిల్లల కలలను బలపరిచే ప్రేరణ దినంగా మార్చాలి. జరుపుకోవాలని సూచించారు.

# నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్

ముద్దంగుల నరసింహ ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్, మే 25(క్రైమ్ మిర్రర్ ): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల లచ్చమ్మ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగిళ్ల శేఖర్ సోదరి కళ్యాణి- శేఖర్ నిశ్చితార్థ కార్యక్రమం రెక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ కొయ్యలగూడెం లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్%ద% ముద్దంగుల నరసింహ %ద% ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ పగిళ్ల శేఖర్, నారాయణపూర్ పంచాయతీ కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్, జక్కలి విక్రం, పగిళ్ల రవీందర్, బంగారు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

